క్లుప్తంగా

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బేల: మండలంలోని సిర్సన్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిర్సన్న శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కళజాత బృందం ఇన్‌చార్జి రమేశ్ కళజాత ప్రదర్శనలతో ఆర్థిక పొదుపు, ఇన్సూరెన్స్ పథకాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, తదితర అంశాలను వివరించారు. సర్పంచ్ గొదూరి భూమన్న, ఎస్ఎంసీ చైర్మన్ కాడే రూపేశ్, హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

నార్నూర్: స్వయం సహాయ సంఘాల బలోపేతంతో పాటు బ్యాంకు ద్వారా లింకేజీ రుణాలు తీసుకొని మహిళ సాధికారత సాధించాలని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఋణమేళా నిర్వహించారు. తీసుకున్న రుణాలతో వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఏపీఎం రమేశ్, సీసీలు సంతోష్, సత్యశీల, శ్రీరామ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

నార్నూర్: ఏజెన్సీలో గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకి బుధవారం మండల కేంద్రంలోని అన్నాభావు సాఠే విగ్రహం వద్ద గిరిజనేతరుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా కేంద్రే మాధవ్, షేక్ దాదేఅలి, ఉపాధ్యక్షుడిగా విశ్వజిత్, అజహర్, సహాయ కార్యదర్శిగా సదాశివ్ మెటే, దిలీప్ చాల్కుర్, ప్రచార కార్యదర్శిగా కాంబ్లే హన్మంతరావు, కోశాధికారిగా జాకురుల్లాఖాన్, సలహాదారులుగా కాంతారావు దుర్గే, పండరి సూర్యవంశీ, సభ్యులుగా లాటీయ అర్జున్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా జాడే నాగోరావు, కోశాధికారి జ్ఞానోబా పుస్కర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

కైలాస్‌నగర్: ఓటరు జాబితా తయారీకి సహకరించాలని ఆర్డీవో స్రవంతి కోరారు. బుధవారం తన కార్యాలయ ఛాంబర్‌లో ఆదిలాబాద్ నియోజకవర్గంలోని తహసీల్దార్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దరఖాస్తులను పరిశీలించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపించాలి

తలమడుగు: సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, సీఈవో శ్రీనివాస్, సిబ్బంది సాగర్, శ్రీనివాస్, భీంరావు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు అనుమతి లేదు

ఇచ్చోడ: ఏజెన్సీ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతి లేదని డీఎల్‌పీవో ధర్మారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 99 సర్వే నంబర్‌లో నిర్మించిన భవన నిర్మాణంపై విచారణ చేపట్టారు. పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. సర్పంచ్ చౌహాన్ సునీత, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

ధ్యానం అలవర్చుకోవాలి

తలమడుగు: ప్రతిఒక్కరూ ధ్యానం చేయడం అలవర్చుకోవాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత వెంకట్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సద్గురు పులాజీ బాబా ధ్యాన మందిరంలో ఆధ్యాత్మిక ఆత్మజ్ఞాన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రాజమోహన్, హిందు వాహిని మండల కన్వీనర్ నల్ల పద్మాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నిలిగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి సునీత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఎస్జీఎఫ్ అండర్- 17 వాలీబాల్ ఎంపిక పోటీలను బుధవారం ప్రారంభించారు. ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కాంతారావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో పీఈటీ రేణుక, పీడీ కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

బోథ్: గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని బోథ్ సీఐ భీమేష్ అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్లో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై రాము, సర్పంచ్ సురేందర్, వీడీసీ అధ్యక్షుడు గంగాధర్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

● ఘనంగా జయంతి వేడుకలు



బోథ్: ధన్నూర్(బి)లో..



ఉట్నూర్‌రూరల్: జయంతిలో పాల్గొన్న నాయకులు

బోథ్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం ధన్నూర్(బి) గ్రామంలో ఆయన విగ్రహానికి ఎంపీపీ తుల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. సొనాలలో విగ్రహానికి పూలమాల వేశారు. ఆయా కార్యక్రమాల్లో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సదాశివ్, పట్టణ అధ్యక్షుడు భోజన్న, సర్పంచ్ సురేందర్, చంద్రమోహన్, అనిల్, చిలుముల పంచాక్షరి, పాముల అనిల్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని దంతన్‌పల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహానుభావులు, తెలంగాణ తొలిదశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం, సులేమాన్, జగన్నాథ్‌రావు, దాసరి సత్యం, లచ్చన్న, వహీద్, రజాక్, హైదర్, షహిబాజ్, యాసర్, సమీర్ అర్షద్, అఫ్రోజ్, ఫారూక్ పాల్గొన్నారు.

నేరడిగొండ: తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేషంగా కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ రాథోడ్ సజన్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రమణా గౌడ్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రావు, పాఠకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఇంద్రవెల్లి గ్రంథాలయ అధికారి కాంబ్లే వెంకటి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి రాజలింగు, ధరంసింగ్, కిరణ్, గోపాల్ పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న రాథోడ్ సజన్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో మైనార్టీ ముస్లిం మహిళలకు ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాతనే మైనార్టీలు అభివృద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు అతరుల్లా, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీఎండబ్ల్యూవో రమేశ్ రాథోడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాహిర్ రంజానీ, తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారుగూడ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న క్రీడ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెలుపు, ఓటమిలు సహజమేనన్నారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మరింత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ జాహిర్ రంజానీ, జిల్లా మైనార్టీ అధికారి రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

తాంసి: అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, సీఐటీయూ నా యకుడు కిరణ్, అంగన్‌వాడీ ఉద్యోగుల విఠబాయి, రూప, విజయలక్ష్మి, మమత, రాణి పాల్గొన్నారు.

వంటావార్పు

గుడిహత్నూర్: అంగన్‌వాడీలు, ఆయాలు సమ్మెలో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. డిమాండ్లు సాధించే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఛాయ, సంగీత పాల్గొన్నారు.

తలమడుగు: ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. నర్మమ్మ, మంజుల, అనసూయ, లలిత, శోభ, గంగమ్మ, మనిత పాల్గొన్నారు.



వంటావార్పులో పాల్గొన్న అంగన్‌వాడీలు

ఇంద్రవెల్లి: అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు, ఆశ వర్కర్లకు మద్దతు తెలిపారు. జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, ఆరెల్లి రాజలింగు, దిలీప్ మోరే, మస్కే రాజువర్ధన్ పాల్గొన్నారు.

సంక్షేమం వైపే యువత

ఎదులాపురం: యువత సంక్షేమం వైపే ఉన్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని ఓ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మనోహర్, పట్టణ అధ్యక్షుడు అజయ్, ఉపాధ్యక్షుడు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, స్వరూపారాణి, బుడగం మమత, కరుణ, అశోక్ స్వామి పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్టీవో కార్యాయల సమీపంలో జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే జోగు రామన్న బుధవారం పరిశీలించారు. అక్కడి ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడి పనుల ప్రగతి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

స్టీల్ బ్యాంక్ ప్రారంభం

కైలాస్‌నగర్: ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో పట్టణ సమైక్య సంఘాల కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన స్టీల్ బ్యాంక్‌ను బుధవారం ఆయన కమిషనర్ శైలజతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు స్టీల్ బ్యాంక్ సేవలు ఉపయోగపడతాయని చెప్పారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ స్టీల్ వస్తువులను వినియోగంలోకి తీసుకురావడమే ఈబ్యాంక్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్టీల్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలర్లు, మెప్మా ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ప్రేమేందర్

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని టీఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవార్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కపిల్‌కుమార్ జాదవ్, హేమంత్, రవీందర్, గోవింద్, భూమేశ్, లాల్‌షా, వికాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు భిన్నత్వంలో ఏకత్వం చాటుతాయి

ఆదిలాబాద్‌రూరల్: గణేష్ ఉత్సవాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామంలో పర్యటించిన ఆయన గణనాథులను దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఆయన వెంట నాయకులు వినోద్, అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

30న ఆర్యవైశ్య నిరసన దీక్ష

ఆదిలాబాద్‌రూరల్: వైశ్య కార్పొరేషన్ సాధనకు ఈనెల 30న ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ధర్నా చౌక్‌లో ఆర్యవైశ్య నిరసన దీక్ష చేపడుతున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షుడు కత్తురి సంపత్ తెలిపారు. జిల్లా నుంచి ఆర్యవైశ్య సంఘాల బాధ్యులు, ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

'గిరిజనేతరులకు హక్కులు కల్పించాలి'

నార్నూర్: ఏజెన్సీలో 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న గిరిజనేతరులకు ప్రత్యేక హక్కులు కల్పించాలని బుధవారం గిరిజనేతరుల సంఘం ఆధ్వర్యంలో అన్నాభావు సాఠే విగ్రహం నుంచి గాంధీ చౌక్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జాడే నాగోరావు మాట్లాడుతూ.. ఏజెన్సీలో నివాసం ఉంటున్న ఎస్సీలు, బీసీలు, మైనార్టీల పరిస్థితి ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక దుర్భరమై జీవనాన్ని గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, గృహ లక్ష్మి, పంటరుణాలు వంటి పథకాలు అందడం లేదన్నారు. గిరిజనేతరుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దళితరత్నా అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావు దుర్గే, జ్ఞానోబా పుస్కర్, షేక్ దాదేఅలీ, జాకురుల్లాఖాన్, బాబాఖాన్, కేశవ్ పాల్గొన్నారు.



ర్యాలీగా వెళ్తున్న గిరిజనేతరులు

'కార్యకర్తలు అసత్య ప్రచారం నమ్మొద్దు'

నేరడిగొండ: సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్త పూర్తిగా అసత్యమని, ఈ కాలం పేపర్‌లో వచ్చిన వార్తను ఎవరూ నమ్మవద్దని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ నివాసంలో మాట్లాడారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ దావుల భోజన్న, జహీర్, పండరి, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మేరాజ్ పాల్గొన్నారు.

అనిల్‌కు నాకు ఎలాంటి విభేదాలు లేవు

బోథ్: బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌కు తనకు ఎలాంటి విభేదాలు లేవని, కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. అనిల్ జాదవ్‌కు తనకు 25 ఏళ్లుగా సఖ్యత ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో అనిల్ జాదవ్‌ను గెలిపిస్తామన్నారు. తప్పుడు వార్తలు రాస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు.



మాట్లాడుతున్న అనిల్ జాదవ్

బకాయిలు వసూల్ చేయాలి

నార్నూర్: పీఏసీఎస్‌లో రూ. 12 కోట్లు బకాయిలు ఉంటే మీరు ఏం చేస్తున్నారని పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బ్యాంకు పనితీరు, రుణాల పంపిణీపై చర్చించారు. రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మొత్తం రూ. 12 కోట్లు బకాయిలు ఉన్నాయని, గతంలో గిరిజనేతరులకు గ్రూపు రుణాలు ఇవ్వడంతో పాటు వ్యవసాయ రుణాలు తీసుకున్న వారు తిరిగి చెల్లించడం లేదని సీఈవో గణేశ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. రికవరీ కోసం వెళ్తే సమస్యలు వస్తున్నాయన్నారు. రుణాల రికవరీలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డైరెక్టర్లు ఆరోపించారు. బ్యాంకు సక్రమంగా నడవాలంటే ఇచ్చిన రుణాలు వసూలు చేయాలన్నారు. సమావేశంలో సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, డైరెక్టర్లు కాంతరావు దుర్గే, సురేశ్, శివాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ అడే సురేశ్

కొనసాగుతున్న 'ఆశ'ల సమ్మె

కైలాస్‌నగర్: ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. వీరి సమ్మెకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రత, నెలకు రూ. 18 వేలు వేతనం చెల్లించాలన్నారు. మండల అధ్యక్షురాలు కాంత, కనక తుల్సిబాయి, పెందోర్ సులోచన, రాధాబాయి, సుమిత్ర పాల్గొన్నారు.

గుడిహత్నూర్: ఆశవర్కర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని మండల ఆశవర్కర్లు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత మాట్లాడుతూ.. ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా వెట్టిచాకిరీ చేయిస్తోందని మండిపడ్డారు. ఆశ వర్కర్లు పుష్ప, గంగామణి, మాయ, సునీత, లలిత, సుగుణ, బేబి, సత్యశీల పాల్గొన్నారు.



102 వాహనాన్ని అడ్డుకుంటున్న ఆశ కార్యకర్తలు

102 వాహనం అడ్డగింత

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బుధవారం బజార్‌హత్నూర్ మండల కేంద్రం నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న 102 వాహనాన్ని ఆశ కార్యకర్తలు అడ్డుకున్నారు. వాహనంలో వెళ్తున్న ఆశ కార్యకర్తలను వాహనంలోంచి దింపారు.

సమాచారం

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నేరడిగొండ: రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని విల్‌బాండ్ ప్రతినిధులు డి.భోజన్న, మల్లెపూల విజయ్‌లు తెలిపారు. మండలంలోని తేజాపూర్ గ్రామంలో రైతుల పత్తి పంటలను పరిశీలించారు. పూత రావడానికి, రాలిపోకుండా ఉండటానికి పలు సూచనలు చేశారు.

కొనసాగుతున్న దీక్షలు

బోథ్: బోథ్‌ను డివిజన్ చేయాలని చేస్తున్న దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 75వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన జైభీమ్ యూత్ సభ్యులు కూర్చున్నారు. వీరికి పలువురు సంఘీభావం ప్రకటించారు.

రూ. 23వేలకు లడ్డూ వేలం

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల కేంద్రంలోని ఆరో వార్డులో హరిత హార్ గణేష్ మండపం లడ్డూను గ్రామానికి చెందిన కోట్రి భుమేశ్ రూ. 23వేలకు దక్కించుకున్నారు.

అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చిన వైద్య సిబ్బంది

తాంసి: అవయవదానం చేసేందుకు భీంపూర్ ఆరోగ్య సిబ్బంది ముందుకొచ్చారు. బుధవారం ఆర్గాన్ డోనేషన్ రిజిస్టర్‌లో అవయవదానం చేస్తున్నట్లు పేరు నమోదు చేసుకున్నారు. హెచ్ఈవో జ్ఞానేశ్వర్, స్టాఫ్‌నర్స్ ప్రవీణ, సిబ్బంది వివేక్, దివ్య, విజయలక్ష్మి, సరస్వతి, గంగాధర్, సుజాత, విష్ణుకుమార్, శివాజీ, రేఖ పేరు నమోదు చేసుకొన్నారు.

విధుల నుంచి తొలగించాలి

ఇచ్చోడ: ఇచ్చోడ పంచాయతీ ఈవోను విధుల నుంచి తొలగించాలని వార్డుసభ్యులు సిరిసిల్ల భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. డీఎల్‌పీవో విచారణ చేపడుతున్న సందర్భంలో కేసుకు సంబంధించిన వివరాలు అడిగితే ఈవో నిరాకరించారని ఆరోపించారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఆదిలాబాద్: పోషణ మాసంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ రాధ చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, పిల్లల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌రూరల్: మాల సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవ పోస్టర్‌ను బుధవారం జిల్లా కేంద్రంలోని కుమరం భీం చౌక్‌లో నాయకులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న మాట్లాడుతూ.. అక్టోబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు మాల సంక్షేమ సంఘం భవన ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాసరి బాబన్న, సురం భగవాండ్లు, నరేందర్, రాళ్లబడి శంకర్, మేకల మల్లన్న, చిలుక పోచన్న, ప్రశాంత్, కిరణ్, ప్రకాశ్, ఆనంద్, రమేశ్, గంగన్న పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ఎదులాపురం: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో వనజ అన్నారు. పోషణ్ మాసంలో భాగంగా మహాలక్ష్మివాడ సెక్టార్ పరిధిలో బుధవారం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. సూపర్‌వైజర్ రాధ, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

ఇచ్చోడ: గురుకుల పాఠశాల విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్త పాటించాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మజ్యోతి బాపూలే పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్‌రూరల్: ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి రాహుల్ అన్నారు. బుధవారం మారుమూల గిరిజన గ్రామమైన పాట్టం లొద్దీ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ సూపర్ వైజర్ బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్ సత్యవతి, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం సర్వజనిక్ గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, ఇంద్రవెల్లి జెడ్పీటీసీ ఆర్క పుష్పలత ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పటేల్ మారుతి డోంగ్రె ఆధ్వర్యంలో లడ్డూకు వేలం పాట నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్